COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్ధం/ప్రసారార్ధం : విజయవాడ,

తేది : 07 జూన్, 2023.

## కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి.
## ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి.
## – సిపిఐ(యం) డిమాండ్

2014 జూన్ 2 నాటికి ఐదేండ్లు నిండిన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ నిర్ణయం వేలాది మంది ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసింది. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తేవడాన్ని గతంలోనే అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించాయి. ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని వారి డిమాండ్. దానికి బదులుగా ఉద్యోగులపై బలవంతంగా జిపిఎస్‌ను రుద్దడం సరికాదు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు, యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తానన్న హామీని కూడా వెంటనే అమలు చేయాలి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నందునవారి సర్వీసును పరిగణించి ఉద్యోగ భద్రత కల్పించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. దాదాపు 25 సంవత్సరాలుగా పని చేస్తున్న టైం స్కేల్, ఎన్.ఎం.ఆర్., డైలీ వేజ్, కంటింజెంట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 60 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిని సకాలంలో రెగ్యులరైజ్ చేయకపోవడం వలన కొంతమంది ఇటీవల కాలంలో రిటైర్ అవుతున్నారు. జూన్ 2, 2014కు 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారినే రెగ్యులర్ చేస్తామన్న నిబంధన సరైంది కాదు. ఈ నిబంధన వలన 7 నుండి 8 వేల మంది మాత్రమే రెగ్యులర్ అవుతారు. ఎన్నికల సమయంలో, మేనిఫెస్టోలో కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తామని వైసిపి ప్రభుత్వం హామీకి భిన్నంగా నేటి కేబినెట్ నిర్ణయం ఉన్నది. కనుక ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి. పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా పోకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి